వెన్నుదశలో 'మొవ్వపురుగు' నివారణ మందులొద్దు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

వరి పొలాల్లో వెన్ను దశలో మొవ్వ పురుగు, కాండం తొలిచే పురుగు కనిపిస్తోందని, అయితే ఈ దశలో నివారణా మందులు కొట్టడం వల్ల ఫలితం ఉండదని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ మెరుగు భాస్కరయ్య సూచించారు. అవగాహన లేని కొంతమంది రైతులు ఎరువుల అంగళ్లకు వెళ్లి ఏవంటే అవి మందులు కొని పిచికారీ చేస్తున్నారని, అయితే వరి పైరు లేత దశలో పురుగును నివారించుకోవాలని, వెన్ను దశలో పురుగు నివారణ చాలా కష్టమని తెలిపారు. వెన్ను దశలో ముదిరిన వరి మొక్కలను ఈ పురుగు ఎక్కువ ఆశించదని, ఆందోళన అనవసరమని పేర్కొన్నారు. ఖర్చు వృథా తప్ప ఎలాంటి ఫలితం ఉండదని తెలిపారు.

మారియమ్మ ఆలయానికి విరాళం

గురజాల చెన్నకేశవనాయుడుని సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జిజేయం ఛాటబుల్ పౌండేషన్ ఆడి శుక్రవారం పుజా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక 39వ డివిజన్ లోని శ్రీ మొడుకు మారియమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు రూ. 51వేల విరాళాన్నిన ట్రస్టీ గురజాల చెన్నకేశవనాయుడు అందించారు. మారియమ్మ అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న జి.జె. యం ఛారిటబుల్ ఫౌండేషన్ ట్రస్టీ గురజాల చెన్నకేశవ నాయుడు పాల్గోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మ వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపైన మెండుగా వుండాలన్నారు.ఆలయ కమిటీ, గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు ఆలయ అభివద్ధికి రూ.51,000/- లను విరాళంగా ఆలయ కమిటీకి అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీధర్, రాజా, వేలాయుధం, సతీష్, నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ.50.34 కోట్ల సున్నావడ్డీ నిధుల మంజూరు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్వయం సహాయక సంఘ అక్క చెల్లెమ్మలు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను ప్రజాసంకల్ప యాత్రలో చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మహిళల ఉజ్వల భవిష్యత్తు కోసం వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని జిల్లా ఇన్చార్జి మంత్రి, స్త్రీ శిశు సంక్షేమ, వికలాంగుల వయో వద్ధుల శాఖా మంత్రి ఉష శ్రీ చరణ్, రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ,శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా మహిళ సంఘాల బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరిగింది, చిత్తూరు జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు ఉషశ్రీచరణ్, పెద్దిరెడ్డి, జడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ ఎస్.షన్మోహన్, చిత్తూరు, పలమనేరు శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, వెంకటేగౌడ, మేయర్ అముద, జేసీ పి.శ్రీనివాసులు పాల్గొన్నారు. జిల్లాకు సంబంధించి వైఎస్ఆర్ సున్నావడ్డీ పథకం ద్వారా 34,286 మహిళ సంఘాలలో ఉన్న 4,39,958 మంది మహిళలకు సంబంధించి రూ.50.34 కోట్లు మెగా చెక్కును మహిళ సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు డిఆర్డీఏ, మెప్మా, తులసి, రాధమ్మ, బ్యాంక్ మేనేజర్ హరీష్, మహిళ సంక్షేమ జడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్పర్సన్ భారతి పాల్గొన్నారు.

'ఫ్రైడే డ్రైడే' పాటించాలి: డీఎంఅండ్‌హెచ్‌వో

ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి ప్రభావతిదేవి అన్నారు. శుక్రవారం స్థానిక టెలిఫోన్ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ఓ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ప్రజలందరూ సమిష్టిగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించినచో దోమల పెరుగుదల ఆగి దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలన్నారు. ఈ దిశగా ప్రజలు జాగ్రత్తగ పడినచో మలేరియా, డెంగు రాకుండా ఉండచ్చు. నిల్వ ఉన్న నీటి యందు దోమలు గుడ్లు పెట్టి లార్వా, ప్యూప, దోమగా తయారై ఆరోగ్యవంతులని కుట్టడం ద్వారా డెంగు, చికెన్ గున్యా, మలేరియా జ్వరం వస్తున్నాయి. నిల్వ ఉన్న మంచినీరు, వాన నీటిలో డెంగు కారక దోమ తయారవుతుంది. కావున ప్రజలు తప్పనిసరిగా ఫ్రైడే డ్రై డే కచ్చితంగా పాటించాలి. ఇంటి పరిసరాలు నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉన్న బిందెలు, తొట్టెలు, డ్రమ్ములు వాటిపై మూతలు ఉంచాలి. తద్వారా దోమల గుడ్లు పెట్టవు. దోమలు కుట్టకుండా పచ్చి వేపాకు పొగ వేసుకోవటం, దోమతెరలు వాడటం, ఇంటి మెయిన్ డోర్ ఉదయం ఒక గంట సాయంకాలం ఒక గంట మూసి ఉంచటం, దోమతెరలు వాడటం,కిటికీలకు మేశ్లు కొట్టుకోవడం, శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే బట్టలు ధరించటం చేయాలి, పై జాగ్రత్తలు పాటిస్తే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని అవగాహన కల్పించి, పరిసరాలను డ్రమ్ములను ఎలా శుభ్రం చేసుకోవాలో చూపించడమైనది. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, సబ్ యూనిట్ అధికారి పీరుసాహెబ్, పుష్ప ఆరోగ్య కార్యకర్త, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాప్టో నిరసన జయప్రదం చేయండి

ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమచంద్రారెడ్డి

ప్రజాశక్తి-నగరి: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రేపు ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరగొండ హేమచంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పిసిఎన్ ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ నగరి మండల కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గానికి జీవన భద్రత లేని నూతన ఫించను విధానాన్ని రద్దుచేసి పాత ఫించను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ బిక్షకాదు ఉద్యోగి హక్కు అని గుర్తుచేశారు. జీవో నంబరు 117 వల్ల విద్యావ్యవస్థ నిర్వీర్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘాల, ఫ్యాప్టో ఆధ్వర్యాలలో ఉపాధ్యాయ సమస్యలపై అనేకమార్లు పోరాడినా ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం ఉపాధ్యాయులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమని వాపోయారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కేవలం ఉద్యమం మాత్రమే మార్గమని, రేపటి నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ సుమతి, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, నగరి డివిజనల్ కన్వీనర్, తన్నీరు యువరాజు, జిల్లా కౌన్సిలర్ గంగామోహన్, మండల నాయకులు లక్ష్మీనారాయణ, నాగభూషణం, నాధముని, రాజశేఖర్, గిరి, నారాయణస్వామి, రమేష్, సురేష్, రామనాథం, మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఉచిత పుస్తకాలు,

మధ్యాహ్న భోజనానికి మంగళం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఉచిత విద్య పేరుతో ప్రభుత్వం ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తామని ప్రకటించింది. అయితే ఈ ఏడాది విద్యా సంవత్సరం నుండీ ఇంటర్ విద్యార్థులకు అమ్మఒడి ఇస్తున్నాం అందులోనే పాఠ్యపుస్తకాలు కొనుగోలు చేయాలని చెప్పడంతో ఇంటర్ విద్యార్థులపై పుస్తకాల భారం అదనంగా పడుతోంది. మరో వైపు పెరిగిన ఫీజులు భారం అదనం అవుతోంది. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తుండటంతో ఫీజులు చెల్లించాలంటూ ప్రయివేటు కళాశాలల యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి పెంచుతోంది. ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు సరఫరా నిలిపివేయడంతో బయట కొనుగోలు చేసేందుకు వెయ్యి రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని పేదల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన చిత్తూరులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు కృష్ణవేణి మహిళ కళాశాల, పిసిఆర్, కన్నన్ జూనియర్ కళాశాలు బాలురకు ఉన్నాయి. వీటిలో చదువుతున్న పేద విద్యార్థులు దాదాపు 3వేల మందికి పైగా ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థినీ విద్యార్థులు అధికశాతం ఉన్నారు. బహిరంగ మార్కెట్‌లో వేలకు వేలు ఖర్చు చేసి పాఠ్యపుస్తకాలు కొనుగోలు చేయలేని పేద విద్యార్థులు పాత పాఠ్య పుస్తకాలతో సర్దుకుంటున్నారు. అధ్యాపకులు పూర్వపు విద్యార్థుల నుండీ పాత పాఠ్యపుస్తకాలను సేకరించి పేద విద్యార్థులకు అందిస్తున్నారు.

పెరిగిన ఫీజులు

గతేడాదితో పోల్చితే పది శాతం ఇంటర్మీడియట్ ఫీజులు పెరిగాయి. ప్రథమ సంవత్సరం ఎంపిసి, బైపిసి విద్యార్థులకు అన్ని రకాల పీజులతో కలిపితే రూ. 2,210, హెచ్ఈసి, సిఈసి రూ.1.320, ఒకేషనల్ సాంకేతిక విద్యా కోర్సులకు రూ.2,434 వసూలు చేస్తున్నాయి ప్రయివేటు విద్యా సంస్థలు. ఇందులో స్పెషల్ పీజు రూ.2వేలు దానితో పాలు ఆడ్మిషన్, రిజిస్ట్రేషన్, రికగ్నైజేషన్, దరఖాస్తు రుసుము, రెడ్‌క్రాస్ సొసైటి ఫీజులు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. అమ్మఒడి డబ్బులతో పాఠ్యపుస్తకాలు, ఫీజులు చెల్లించడం ఇంటర్ విద్యార్థులకు భారంగా మారుతోంది.

మధ్యాహ్న భోజనాలు నిలిపివేత

గత నాలుగేళ్ళుగా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రభుత్వం నిలిపివేసింది. గత ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించేలా ప్రభుత్వ కళాశాల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించింది. ప్రస్తుత వైఎస్ఆర్ సర్కార్ 2019 నుండీ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అపేసింది. గ్రామీణ ప్రాంతాల నుండీ పట్టణ ప్రాంతాల్లోని కళాశాల్లో చదువుతున్న పేద విద్యార్థులు మధ్యాహ్న భోజనం కోసం అదనంగాఖర్చు చేయాల్సి వస్తోంది. అర్భాటంగా అమ్మఒడి అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఇంటర్ విద్యార్థుల సమస్యలపై దృష్టిపెట్టాలని ప్రభుత్వ పాఠశాలల్లోని పేద విద్యార్థులు, అధ్యాపకులు కోరుతున్నారు.

ఓటర్ల జాబితాలపై ఫిర్యాదులు రాకూడదు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్ : ఓటరు జాబితాలో మా పేర్ల తొలగించారని ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశము నందు డి ఆర్ ఓ.యన్.రాజశేఖర్‌తో కలిసి ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024లో భాగంగా ఇంటింటి సర్వే పై నియోజకవర్గ, మండలాల ప్రత్యేక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఓటరు జాబితాలో మా పేర్ల తొలగించారని ఎవ్వరు కూడా ఎలాంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా చేయాలన్నారు. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024లో భాగంగా ఇంటింటి సర్వే పై నియోజకవర్గ మండలాల ప్రత్యేక అధికారులు ఈనెల 21 లోగా ఇంటింటా సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. ఇంటింటా సర్వేకి బిఎల్వోలు తోపాటుగా బిఎల్ఏలు మాత్రమే వెళ్లాలన్నారు. నియోజకవర్గ, మండలాల ప్రత్యేక అధికారులు ప్రతిరోజు నాలుగు లేదా 5 పోలింగ్ కేంద్రాల పరిధిలోని బిఎల్వోలతో కలిసి పరిశీలించాలన్నారు. మండలానికి సంబంధించి తాహశీల్దార్, డిటి, ఎలక్షన్ డీటీ, బిఎల్వోలు బిఎల్ఎలు వారి జాబితా మరియు వారి ఫోన్ నెంబర్లను ప్రత్యేక అధికారుల వద్ద ఉంచుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎన్ని గహాలు పరిశీలించారు. ఎంత మందిని కొత్త ఓటర్లను చేర్చారు, ఎంతమంది ఓటర్లను డిలీట్ చేశారు. ఎంత మంది ఓటర్లు ట్రాన్స్ఫర్ చేసుకున్నారు, 80 సంవత్సరములు పైబడిన ఓటట్లు ఎంత మంది ఉన్నారు. ఒకే కుటుంబంలో 10 ఓట్లు ఉన్న గహాల ను బి ఎల్ వో లు సర్వే కి వెళ్తున్నారా, లేదా అని, బిఎల్ ఏ లు సర్వేకి వస్తున్నారా లేదాని వివరాలను ప్రతిరోజు యాప్‌లో అప్లోడ్ చేయాలి అన్నారు. ప్రతి సంవత్సరం జనవరిలో ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని, 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటర్ జాబితాలో ఎక్కించడం, చనిపోయిన మరియు వివాహమైన వారిని తొలగించడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని పూర్తి అంగవైకల్యం కలిగిన వారిని పిడబ్ల్యుడి ఓటర్లుగా గుర్తించడం జరుగుతుందని, పిడబ్ల్యుడి ఓటర్లకు ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకొనుటకు కేంద్ర ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిదన్నారు. పిడబ్ల్యుడి ఓటర్ జాబితా సక్రమంగా ఉన్నదా లేదా అని పరిశీలించాలన్నారు. ప్రతి బిఎల్ఓ దగ్గర బిఎల్ రిజిస్టర్ ఉండాలన్నారు. ఫారం 6 కొత్త ఓటర్లకు 18 సంవత్సరాల నిండిన వారికి ఇవ్వాలని, ఫారం 7 ద్వారా చనిపోయిన లేదా వివాహం అయ్యిన వారిని తొలగించడం జరుగుతుందని, ఫారం 8 చిరునామా మార్పులు కొరకు ఇవ్వాలన్నారు. 6,7,8,ఫారం లకు సంబంధించి సపోర్టు పత్రాలను తీసుకొని, బియల్ఏల నుండి సంతకం తీసుకోవాలన్నారు. ఈ సమావేశములో జడ్పీ సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి,డి ఏ ఓ.మురళీకష్ణ, డిడి ఉద్యాన శాఖ,మధుసూదన్ రెడ్డి, చిత్తూరు, పలమనేరు ఆర్డీఓలు రేణుక,శివయ్య ఈ ఆర్ ఓలు, ఏ ఈ ఆర్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక తాళపత్ర స్కానర్ ప్రారంభం

తిరుపతి సిటీ : శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఫ్రాన్స్ నుంచి దిగుమతి చేసుకున్న అత్యాధునిక తాళపత్ర స్కానర్‌ను శుక్రవారం టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి, జెఈవో సదా భార్గవితో కలిసి ప్రారంభించారు. ఈవో మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర తాళపత్ర పరిశోధన సంస్థ దేశంలోనే అతిగొప్ప సంస్థగా ఎదగాలని, టీటీడీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. తాళపత్రాల్లో దాగి ఉన్న రహస్యాలను అందరికీ అందించాలని, ఇందుకోసం ఈ స్కానర్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి, రిజిస్ట్రార్ డా. ఏ.వి.రాధేశ్యామ్, డీన్లు గోలి సుబ్రహ్మణ్య శర్మ పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్ : అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలన్నది ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి భావన అని, అందుకు అనుగుణంగా నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, వికలాంగుల, వయో వృద్ధుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉష శ్రీ చరణ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో చిత్తూరు, పలమనేరు నియోజకవర్గ స్థాయి సమీక్షా కార్యక్రమం జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమీక్షా కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనగా జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, చిత్తూరు, పలమనేరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, వెంకటే గౌడ్, నగర మేయర్ అముద, జేసి పి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలోని నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వం ద్వారా చేపడుతున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో గల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా జిల్లా కలెక్టర్, సంబంధిత శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కషి చేయడం జరుగుతుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అర్హులకు సంక్షేమం అందించడంలో పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలను అందిస్తామని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో చుడా ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, మునిసిపల్ డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఇరిగేషన్, పిఆర్, ఎపిఎస్పిడి సి ఎల్, ఆర్ అండ్ బి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ లు విజయ్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కష్ణారెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, శంకర్ బాబు, జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, డి ఎం అండ్‌హెచ్ ఓ డా. ప్రభావతి, డి సి హెచ్ ఎస్ డా.నాయక్, డ్వామా పిడి గంగా భవానీ, సిపిఓ ఉమాదేవి, డి పి ఓ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపైన జాతీయ జెండా ఎగరాలి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఈనెల 13 నుండి 15 తేదీ వరకు ప్రతి ఇంటిపై న జాతీయ జెండా ఎగరవేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అజాధి కా అమత మహోత్సవములో భాగంగా ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగురవేయాలని ప్రజలకు చూచించారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీసుల నందు జాతీయ జెండాలు అందుబాటులో ఉన్నాయని, రూ. 25 అందజేసి ప్రతి ఒక్కరూ తీసుకొని వారి ఇండ్ల పై జాతీయ జెండా ఎగరవేల ఎగరవేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

సైనిక కుటుంబాల సంక్షేమానికి సహకరిస్తాం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

సైనికుల సంక్షేమం విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్న తామంతా కట్టుబడి ఉన్నామని, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉషశ్రీచరణ్ అన్నారు. శుక్రవారం ఉదయం రాష్ట్ర అటవీ విద్యుత్ పర్యావరణ శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు, పలమనేరు శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, వెంకటేగౌడ, కలెక్టర్ ఎస్.షణ్మోహన్, ఎస్‌పి రిశాంత్‌రెడ్డిలతో కలిసి చిత్తూరు బస్టాండ్ సమీపంలోని అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించారు. పెద్దిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎంతోమంది అమరవీరులు ఉన్నారని, ఇప్పటికీ దేశసేవలో ఉన్నవారు జిల్లాలో భారీ ఎత్తున ఉన్నారన్నారు. అమరవీరుల కుటుంబీకులు స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలని భావిస్తే ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ ఆజీదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం సందర్భంగా దేశ సేవలో కోల్పోయిన వారిని స్మరించుకోవడం జరుగుతుందని, వారి సేవ కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. త్వరలోనే మంత్రివర్యులు చెప్పిన విధంగా ఇంటిస్థలాలు పంపిణీ చేస్తామని చెప్పారు. ఎస్‌పి రిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ యుద్ధాలతో పాటు ఇతర దేశాల నుంచి వచ్చే ముప్పును ఎప్పటికప్పుడు కనుక్కొని మనల్ని క్షేమంగా ఉంచుతున్న సైనికులు, మాజీ సైనికుల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. విశిష్ట సేవాగ్రహిత చిత్తూరు జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు వెంకట రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో ముగ్గురు సైనికులను చిత్తూరు జిల్లాలో విధి నిర్వహణలో ఉన్న సమయంలో కోల్పోవడం జరిగిందని ప్రభుత్వం సకాలంలో స్పందించి వారి కుటుంబ సభ్యులకు 50 లక్షలు ఇచ్చిందని, అదేవిధంగా సైనికుల సమస్యల విషయంలో అన్ని శాఖల వారు సహకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, చుడా ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి విజయ్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

సైనిక సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

నేను సైతం దేశ రక్షణలో...

కార్వేటినగరం : దేశ రక్షణకు, ఐకమత్యకు పాటు పడుతానని కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి ఆధ్వర్యంలో అజాదికా అమత్ మహోత్సవాల్లో భాగంగా నా దేశం-నా మట్టి కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విజయులు రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన సమరయోధులను స్మరించుకుంటూ, సమాజ, దేశ సేవకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు మట్టిని తీసుకుని పంచ్ ప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం ఆచారి, డాక్టర్ సిఎన్ లత, రాజశేఖర్, కార్తీక్, డాక్టర్ బాబు, సీనియర్ అసిస్టెంట్ జీఎస్.రవి, జేకేసి లోకేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

త్యాగధనుల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం

గంగాధరనెల్లూర్లు ఎందరో త్యాగధనులు పోగొట్టుకున్న వారి ప్రాణాల ఫలితమే మన దేశానికి స్వాతంత్ర్యం లభించి ప్రజలు ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నారని ఎంపీపీ అనిత అన్నారు. అజాదీకా అమత మహోత్సవంలో భాగంగా స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన నేమ్ బోర్డు ను గంగాధర నెల్లూరు మండలం బుక్కాపట్నంలో శుక్రవారం ఎంపీపీ ఆవిష్కరించారు ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలతో సచివాలయం ఉద్యోగస్తులు కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సచివాలయం వద్ద ఎంపీపీ మొక్కలు నాటి నీళ్లు పోసారు. పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ అన్నామలై, అంగన్వాడి టీచర్ డిల్లెమ్మ, స్వేత పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లిలో.. సర్పంచి వెంకటేష్, ఉప సర్పంచి తబ్రీజ్‌బాషా ఆధ్వర్యంలో అమరవీరులకు వందనం సమర్పించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి మోబినా, రాజేశ్వరి, భారతి, జయమ్మ పాల్గొన్నారు.

గుడిపల్లిలో... మండల పరిధిలోని అగరం, కనమనపల్లె, కుప్పిగానిపల్లె, కోటచెంబగిరి పంచాయితీల పరిధిలో 'నా దేశం నా ప్రజలు", "నాదేశం నామట్టి" కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారు 150 మొక్కలను వర్శిటీ ఎన్ఎస్ఎస్ విభాగానికి వితరణగా అందజేశారు. వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ మొక్కలను నాటి నీరుపోసి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య యశోద, యూనిట్ ఆఫీసర్లు డా.జి.శైలమ్మ, డా.శోభారాణి, డా.శ్రీనివాసులు పాల్గొన్నారు.

పలమనేరులో...మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఉద్యోగులు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పవిత్ర మురళీకృష్ణ 'వసుధకు వందనం' పేరుతో మొక్కలు నాటారు. పాలసముద్రంలో... ఎంపిపి శ్యామల శివప్రకాష్‌రాజు, జడ్‌పిటిసి అనుబలగం, వైస్ ఎంపిపి శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. నరసింహాపురం, గంగమాంబాపురం, తిరుమలరాజుపురం, కావేరిరాజుపురం గ్రామ సచివాలయాల పరిధిలో సర్పంచి గాలి మహేష్‌బాబు, ఎంపిడిఓ ప్రేమ్‌రాజుకుమార్, ఎపిఓ మార్గరేట్ సమక్షంలో నాభూమి..నాదేశం కార్యక్రమం జరిగింది. ఉపాధి హామీ జేఈ అనూష పాల్గొన్నారు.

కార్వేటినగరం: ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలో ప్రజా ప్రతినిధులు తెలియజేసిన ప్రజా సమస్యల పరిష్కారానికి మండల స్థాయి అధికారులు అందరూ కృషి చేయాలని ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. శుక్రవారం మండల అభివృద్ధి కార్యాలయం సమయంలో మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎన్ రెడ్డప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖకు సంబంధించి ఎండియు వాహనం ద్వారా బియ్యం పంపిణీ పెద్ద వెలగటూరు, అప్పినపల్లి, వీరప్పల్లి, రాయలపేట పంచాయతీ పరిధిలో బియ్యం పంపిణీ సక్రమంగా జరగలేదని ఎంపిటిసి సభ్యులు సుబ్రహ్మణ్యం, పెద్దవెలుగుటూరు ఎంపీటీసీ మోహన్ రెడ్డి తెలియజేశారు. అలాగే చెన్నారెడ్డిపల్లి నుంచి రాయలపేట వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్లు పలుసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆర్అండ్‌బి అధికారులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ కళావతి సుబ్రహ్మణ్యం ఎంపీపీ దష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా మండలంలో దళితుల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు నిర్వహించే ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశాలు నిర్వహించడం లేదని వెంటనే నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ దృష్టికి ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం తీసుకెళ్లారు. ఐకెపి పరిధిలో ఆవుల షెడ్లు నిర్మాణానికి అలాగే పిండి మిషన్లు జిరాక్స్ మిషన్లు వంటి వాటిపై ఆడవారికి 35% సబ్సిడీతో మగవారికి 25% సబ్సిడీతో అందిస్తున్నామని ఎపిఎం కృష్ణప్ప తెలియజేశారు. అలాగే ఇంద్ర క్రాంతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ట్రాన్స్‌కో పరిధిలో జగనన్న హౌసింగ్ స్కీమ్ ఎంపికైన లబ్ధిదారులు చాలామంది మీ సేవలో మీటర్ కోసం డబ్బులు కడుతున్నారని అలా కట్టవద్దని, జగనన్న గహకల్ప కార్యక్రమంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారులకు ఉచితంగా మీటర్ ఇస్తామని అందుకు హౌసింగ్ స్కీమ్ కి ఎంపికైన పత్రం, ఆధార్ కార్డుతో స్థానిక సబ్ స్టేషన్‌లో సంప్రదించాలని లైన్ సెక్టర్ మహేంద్ర తెలియజేశారు. ఉచితంగా ఇస్తున్న మీటర్ ను జగనన్న గహకల్ప కింద ఎంపికైన లబ్ధిదారులు గుర్తించి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండలంలో విద్యాభివద్ధికి నూతనంగా రెండు మండల విద్యాధికారులను ప్రభుత్వం నియమించిందని, సి.గోపాల్ రెడ్డి అడ్మినిస్ట్రేషన్, ఆర్.తులసి రామ్ మండల మొత్తము అన్ని పాఠశాలలో పర్యవేక్షించి విద్య అభివృద్ధికి కృషి చేసే విధంగా నియమించినట్లు వారు తెలియజేశారు. పంచాయతీ, ఇరిగేషన్ ఏఈలు మండలంలో అందుబాటులో లేనందున ఆ శాఖలకు సంబంధించిన అధికారులు కనీసం 15 రోజులకు ఒకసారి ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక సర్పంచులకు ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండాలని ఎంపీపీ రెడ్డప్ప సూచించారు. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను ఇంకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశానికి లోపు పరిష్కారమయ్యే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రెడ్డప్ప ఎంపీడీవో భాస్కర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సుష్మ కీర్తి బాగా రెడ్డి, వైస్ ఎంపీపీ జీ.డి బాబు, అంజమ్మ, సింగిల్ విండో ఛైర్మన్ ఓబుల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు హరినాథ్, సర్పంచులు రమేష్ బాబు, భార్గవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే మహిళా సంక్షేమం

ప్రజాశక్తి-రామకుప్పం: టీడీపీతోనే మహిళా సంక్షేమం సాధ్యమని తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు పద్మమ్మ, సీనియర్ నేత అలివేలు మంగమ్మలు శుక్రవారం తెలిపారు. శుక్రవారం వారు తెలుగు మహిళా మండల నేతలతో కలిసి ఇంటింటికీ తిరిగి మహిళలకు సారెలు అందించి, మహాశక్తి కార్యక్రమాలను వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మహిళల మాన, ప్రాణ రక్షణ కరువైందని తెలిపారు. చంద్రబాబు నేతత్వంలో టీడీపీ మహిళలకు అన్ని విధాలా అండగా నిలిచిందనీ చెప్పారు. ఈసారి టీడీపీ అధికారంలోకి వస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఎందరు పిల్లలున్నా అమ్మకు వందనం ద్వారా ఆర్థిక సాయం, ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారని చెప్పారు. ప్రతి మహిళా సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని, కుప్పంలో చంద్రబాబు నాయుడును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవటమే లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో నేతలు గంట్ల రెడ్డి, సుబ్రీ, బాలు, మంజునాథ్, రానెమ్మ, గీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలి

ప్రజాశక్తి-యాదమరి: దేశంలో 2023 సంవత్సరం పూర్తి అయ్యేలోపు కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సర్వేలు చేపడుతున్నట్లు జిల్లా కుష్ట నివారణ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ తెలిపారు. అనంతరం డాక్టర్ వెంకట ప్రసాద్ మాట్లాడుతూ గత నెలలో జరిగిన సర్వేలో సుమారు 50 మందిని అనుమానిత కేసులుగా క్షేత్రస్థాయి సిబ్బంది నమోదు చేసినట్లు, వారికి డాక్టర్ కుష్టు వ్యాధి సోకిందా లేదా అనియాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పరీక్షలు నిర్వహించి, ఇద్దరికి కుష్టు వ్యాధి సోకినట్లు నిర్ధారించారు. స్పర్శ లేని మచ్చలు కుష్టు వ్యాధికి కారణం కావచ్చు అన్నారు. ఎవరైనా ఈ వ్యాధి బారిన పడితే భయపడాల్సిన అవసరం లేదని, ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తిస్తే ఎలాంటి అంగవైకల్యం కలగకుండా వ్యాధిని నయం చేయవచ్చన్నారు. ఎవరికైనా కుష్టు వ్యాధిగా నిర్ధారణ అయితే వారికి ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందన్నారు. ఆరు సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు వ్యాధి లక్షణాలు బయటపడవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో డిపిఎం పిఒ మనీ, రవి, రాముడు ఏపీఎంఓ దేవా, అనసూయ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి డిప్యూటీ సీఎం కృషి

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల పరిధిలోని కొల్లగుంట గ్రామంలో శుక్రవారం జగనన్న లేఅవుట్లో రూ.10 లక్షలు ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి డిప్యూటీ సీఎం నారాయణస్వామి కషితో నిధులు మంజూరు చేశారని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. అనంతరం ఎంపీపీ లత బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు, కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణాన్ని ఎంపిటీసీ సభ్యులు శ్రీనివాసరెడ్డి పూర్తి చేశారని ఎంపీపీ తెలియజేశారు. ఆలయాల నిర్మాణానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి కషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ దివ్య గాంధీ, మాజీ సర్పంచ్ మునికష్ణ లు ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు తరపున డిప్యూటీ సీఎం నారాయణస్వామికి కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ పురంధర్, గ్రామస్తులు నాగరత్నం రెడ్డి, బాలకష్ణారెడ్డి, వడివేలు రెడ్డి, సచివాలయ కన్వీనర్ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషా సేవ అభినందనీయం

ప్రజాశక్తి-పలమనేరు: తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి చేస్తున్న భాషాసేవ ఎనలేనిదని పూర్వ సిబిఐ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీ నారాయణ అన్నారు. శుక్రవారం ఆయన కళామందిరాన్ని సందర్శించారు. కళామందిరంలో విద్యార్థులను దష్టిలో ఉంచుకొని కార్యక్రమాలు నిర్వహించడం అభి నందనీయమన్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పి.తులసి నాథంనాయుడు, పుష్ప లు లక్ష్మీనారాయణ ని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు మాధవరెడ్డి, శివశంకర్‌రెడ్డి, బొన్నవిత్తుల శ్రీరామ చంద్ర మూర్తి నరేంద్ర, సుదర్శనా చారి, భూపాల్ రెడ్డి, లక్కనపల్లి శ్రీనివాసులురెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల గజేంద్ర, యువ శాస్త్రవేత్త పవన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో 'ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్'

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ అనే కార్యక్రమం గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డాక్టర్ పల్లవి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎస్ఆర్ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల వెంకటాపురం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా గ్రామ ప్రజలకు వైద్య సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆమె వెంట ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి-శాంతిపురం: శాంతిపురం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం వాయిదా పడింది. ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులకు బదులుగా మహిళా సభ్యులైతే వారి భర్తలు లేక ఇతర కుటుంబ సభ్యులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావడం షరా మామూలుగా మారింది. దీంతో మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి ఆస్కారం లేకుండా పోతుందని టిడిపి సభ్యులు ఆరోపించారు. అనంతరం టీడీపీ సభ్యులు మాట్లాడుతూ ఏకంగా ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి ఎలాంటి అర్హత లేకపోయినా ఎంపీపీ స్థానంలో కూర్చుని అన్నీ తానై సభను నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎటువంటి అర్హత లేకుండా సభ్యులు కానటువంటి వ్యక్తులు అధికారులను ప్రశ్నించడం సభ మర్యాదలను అవమానించినట్లేనని అన్నారు. దీంతో సభ ప్రారంభానికి ముందే సభ్యులు మాత్రమే సమావేశ మందిరంలో బయటకు వెళ్లాలని ఎంపీడీవో హేమమాలిని తెలియజేశారు. సభ్యులు కానటువంటి వారందరూ బయటకు వెళ్లిపోయారు. సమావేశాన్ని నిర్వహించడానికి తగినంత మంది కోరం లేకపోవడంతో సమావేశాన్ని కొంతసేపు నిలుపుదల చేశారు. ఈ విషయాన్ని ఎంపీపీ వసుంధరకు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేయడంతో గంటన్నరసేపు ఆలస్యంగా వచ్చిన ఆమె సమావేశ నిర్వహణకు సరైన కోరం లేకపోవడంతో సమావేశాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్లు తీర్మానించారు.

ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణంలోని శ్రీవర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫలితాలు ప్రైవేట్ కళాశాల కంటే దీటుగా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నట్లు పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. శుక్రవారం శ్రీ వర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 40 వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కళాశాల ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రతీ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమన్నారు. అలాగే ఈ కళాశాల ప్రాముఖ్యత, అందుబాటులో ఉన్న వసతులపై సిబ్బందికి అభినందనలు తెలిపారు. బంగారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధనకు విద్యాభివద్ధి, విద్యార్థుల పాత్ర కీలకమని, విద్యా సంస్థల హబ్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సీఎం వైఎస్ జగనన్న తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఛైర్ పర్సన్ పవిత్ర మురళీకష్ణ, వైస్ ఛైర్మన్ లు చాన్మా కమల్ బాషా, కిరణ్ కుమార్, ఏరియా ఆసుపత్రి అభివద్ధి కమిటీ ఛైర్మన్ చెంగా రెడ్డి పాల్గొన్నారు.

రేపు వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి-పలమనేరు: ఈనెల 13వ తేది ఉదయం 10.00 గంటలకు స్థానిక పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ (వైఎస్ఆర్‌టీఎఫ్)కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం గౌరవ సలహాదారు ఎన్.సోమచంద్రారెడ్డి, పలమనేరు డివిజన్ నాయకులు పి.పట్టాభి, పి.ఎఫ్.రోషన్ ఆలీఖాన్, ఏ.ఆర్.కుమార్ లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ టిఎఫ్ నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. సమావేశం లో ప్రభుత్వానికి నివేదించాల్సిన విద్యా రంగ సమస్యలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించడంతో పాటు నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కనుక ఈ సమావేశానికి ఉపాధ్యాయులు, చిత్తూరు జిల్లాలోని 1998, 2008 ఎంటిఎస్ ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని వైఎస్ఆర్‌టీఎఫ్ గౌరవ సలహాదారు ఎన్.సోమచంద్రారెడ్డి బందం సభ్యులు కోరారు.

సంక్షిప్త వార్తలు

16న జాబ్ మేళా

ప్రజాశక్తి-కార్వేటినగరం: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళాను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ మేనేజర్ గుణశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్వేటినగరం ప్ర భుత్వ పారిశ్రామిక సంస్థ(ఐటీఐ) లో ఈనెల 16వ తేదీ నిర్వ హించే మినీ జాబ్ మేళాకు అర్హులైన అభ్యర్థులు తమ విద్యా అర్హత ధ్రువ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. జాబ్ మేళాలో టీసీఎల్, ఎకార్డ్ ఉస్టిక్ వంటి కంపెనీలు పాల్గొంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన మురళీ, ఐటీఐ ప్రిన్సిపల్ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్‌ను సబ్ యూనిట్ అధికారి బి.శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. అలాగే ఎస్సీ, బీసీ, హాస్టల్‌ని తనిఖీ చేసి హాస్టల్ పరిసరాలు, వంటగది, పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. కీటక జనిత వ్యాధుల నివారణకు ప్రతి శుక్రవారం విధిగా డ్రైడే పాటించాలని, దోమలు వద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ అనురాధ, హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి, ఏఎన్ఎం లక్ష్మి, ఆశాలు మోబిన, ఎస్సీ, బీసీ హాస్టల్ వార్డెన్స్, రాజేశ్వరి, జయమ్మ, భారతి పాల్గొన్నారు.

పల్లెపల్లెలో నా భూమి నా దేశం

ప్రజాశక్తి-నగరి: ఆజాదీకా అమత్ మహోత్సవ్‌లో భాగంగా పల్లెపల్లెన నా భూమి నాదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం మాంగాడు గ్రామంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది నా భూమి నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నా భూమి, నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించి రంగు, రంగుల ముగ్గులతో అలంకరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు జగదీష్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చాఫ్ కట్టర్స్ పంపిణీ

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండల కేంద్రమైన ఎస్ఆర్ పురంలో పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై చాఫ్ కట్టర్లను శుక్రవారం డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ గోవిందయ్య అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 44 చాఫ్ కట్టర్స్ వచ్చాయని, పాడి రైతులకు రూ.33,970 విలువైన చాఫ్ కట్టర్స్‌ను రాయితీలపై రైతులకు రూ.20,382 లతో అందించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన పాడి రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

రేపు కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని ఎన్‌పీసీ నాయుడు పార్క్‌లో ఆదివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి వైద్య శిబిరం వారు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చంగల్రాయ్ నాయుడు కుటుంబ సభ్యులు శుక్రవారం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు పరీక్షించుకోవాలని, ఆపరేషన్ కావలసిన వారికి ఉచితంగా తిరుపతికి తీసుకెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి స్వస్థలంలో వదిలివేయనున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-సోమల: మండలంలోని ఇరికిపెంట పంచాయతీ వడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని మండల విద్యాశాఖ అధికారిణి శివరత్నమ్మ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, పౌష్టికాహార పంపిణీ రిజిస్టరు, తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి సూచనలను అందజేశారు.

పోలీస్‌స్టేషన్...

ప్రజాశక్తి-విజయపురం: స్థానిక పోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను సీఐ వాసంతి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ భద్రత కల్పించాలని, శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్, ఎఎస్ఐ లోకనదం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనంత రాజమ్మకు నివాళి

ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల పరిధిలోని ఆలత్తూరు గ్రామవాసి అనంత రాజమ్మ గత రెండు రోజుల క్రితం చనిపోయిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న కార్వేటినగరం ఎంపీపీ లతబాలాజీ అనంత రాజమ్మ భౌతిక కాయానికి పూలమాలలు వేసి శుక్రవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అనంతరాజమ్మ గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో జనసేనపార్టీ జీడీ నెల్లూరు ఇన్‌ఛార్జ్ పొన్న యుగంధర్, సర్పంచ్ లోకనాథ నాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ పురంధర్, శ్రీనివాసులు, దాము ఆచారి, అలాగే టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, మాజీ సర్పంచ్ పరంధాం, దాము, ప్రకాష్ ఉన్నారు.

డ్వాక్రా మహిళలకు నిధుల మంజూరు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని 1,386 గ్రూపుల్లోని 17,997 మంది డ్వాక్రా మహిళకు వైఎస్ఆర్ సున్నా వడ్డీ కింద రూ.1.99 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎపిఎం మీరాబాయి శుక్రవారం పేర్కొన్నారు. సీఎం జగన్ గత పాదయాత్రలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీ మేరకు సున్నా వడ్డీతో రుణాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారన్నారు.

ఆజాదీకా అమృత మహోత్సవ్

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీలోని కొత్తపల్లి సచివాలయ పరిధిలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నటువంటి ఆజాదీకా అమత మహోత్సవ వేడుకలలో భాగంగా వీర జవానులు అయిన రిటైర్డ్ మిలిటిరీ (ఆర్మీ)కి సంబంధించి కొత్తపల్లి గ్రామానికి చెందిన పార్థసారథి, పురుషోత్తం బసివిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మోహన మూర్తిని కొత్తపల్లి సర్పంచ్ డివి డిల్లెయ్య, విజయబాబు, సూరి రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కొత్తపల్లి సచివాలయ సిబ్బంది, వీర జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

దొంగ అరెస్టు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చోరీ చేసిన దొంగను అరెస్టు చేసిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలు.. గత బుధవారం రాత్రి చిత్తూరు టౌన్, కన్నయ్య నాయుడు కాలనీ, డోర్‌నెంబర్ 28-1079 నందు ఒంటరిగా నివాసం ఉంటున్న సరోజమ్మ (85), ఇంటిలో నిద్రిస్తుండగా, గుర్తు తెలియని వ్యక్తి, ఇంటి తలుపులకు ఉన్న గడియను పగులగొట్టి ఆమె పై బలవంతంగా నేరపూరితమైన చర్యతో ఆమె చేతులకు ఉన్న 04 బంగారు గాజులను లాక్కొని దొంగలించుకొని వెళ్ళిపోయినట్లు సరోజమ్మ అల్లుడు ఫిర్యాదు మేరకు చిత్తూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుపై ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు డిఎస్‌పి శ్రీనివాసమూర్తి, సిఐ మద్దాచారి కేసును చేధించి చోరీకి పాల్పడిన కన్నయ్య నాయుడు కాలనీకి చెందిన మస్తాన్‌ను గంగనపల్లి వద్ద శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. ముద్దయి నుండి రెండు గాజులు అలాగే మరో రెండు గాజులు బజారు వీధిలో కుదవపెట్టిన షాపు నుండీ రికవరీ చేశారు. 24 గంటల వ్యవధిలో చోరీ కేసును చేధించిన సిఐ మద్దాచారి, పోలీస్ సిబ్బందిని డిఎస్‌పి అభినందించారు.

సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపేయాలి

ప్రజాశక్తి-సోమల: మండలంలోని అన్నెమ్మ గారి పల్లి పంచాయతీ టీఎం గొల్లపల్లి హరిజనవాడ గ్రామంలో నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే ఆపేయాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ నాయకులు శుక్రవారం హెచ్చరించారు. అనంతరం వారు మాట్లాడుతూ హరిజనవాడ గ్రామంలో 20 కుటుంబాల వారు నివసిస్తున్నారని, ఇదివరకే ఇక్కడ ఒక సెల్ టవర్ ఉందని మళ్లీ ఇంకో సెల్ టవర్ నిర్మిస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకునే విధంగా చర్యలు చేపడుతున్నారని రేడియేషన్ ప్రభావం వల్ల గ్రామస్తులు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడే అవకాశం ఉందని వెంటనే సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్ శ్యాం ప్రసాద్ రెడ్డికి వారు వినతి పత్రాన్ని అందజేశారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక లాభం

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలోని సింగసముద్రం పంచాయతీ జీడిమాకులపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించి అధిక దిగుబడులు సాధించవచ్చు అని ప్రకతి వ్యవసాయ అధికారి లక్ష్మీకాంతం తెలిపారు. శుక్రవారం స్థానిక రైతు మురుగేష్ పొలంలో 15 రకాల విత్తనాలు వేసి పంటలు పండించి రోజువారీ ఆదాయం పెంపొందించుకోవచ్చని తెలిపారు. 20 సెంట్ల భూమిలో బీజామతం విత్తనాలను శుద్ధిచేసి వారు నాటించారు. కార్యక్రమంలో వెంకటరమణ, నరసమణి, ప్రకతి వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి ఇంటి పట్టాలు

ప్రజాశక్తి-కార్వేటినగరం: అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని నగరి ఆర్డీవో సుజన అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎంఎం విలాసం పంచాయతీ ఒడ్డిండ్లు గ్రామానికి చెందిన ఇళ్ల నిర్మాణాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఒడ్డిండ్లను సందర్శించినప్పుడు గుంట పోరంబోకులో ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు పట్టాలు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరినట్లు వివరించారు. ఆయన ఆదేశాల మేరకే గ్రామాన్ని సందర్శించి, ఇళ్లనిర్మాణానికి అనుకూలమైన ప్రాంతంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని తహశీల్దార్ రవికుమార్‌ను ఆదేశించారు. అలాగే మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అదే విధంగా రీసర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆమె వెంట మండల సర్వేయర్ సురేష్‌బాబు, సచివాలయ సర్వేయర్ చరణ్‌తేజ, వీఆర్వో గోపి, పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎగువపల్లెలో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నెల్లిమంద పంచాయతీ ఎగువపల్లి గ్రామంలో పశు వైద్య శాఖ వారిచే ఉచిత పశువైద్య శిబిరాన్ని శుక్రవారం వైద్యాధికారిణి చందన ప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాలను వైద్యాధికారిణి పశువులకు పంపిణీ అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 11 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలను అందజేసినట్టు తెలిపారు. ఎనిమిది దూడలకు నట్టల నివారణ మందు త్రాపించడం చేశామని, అదేవిధంగా రైతులకు పశువుల ఆరోగ్యం, పాల దిగుబడి పెంపు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది అనూష, సోమశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-సోమల: మహిళా సంఘాల సభ్యులకు 0 వడ్డీ కార్యక్రమం ముఖ్యమంత్రి విడుదల చేయడంతో మండలంలోని పలు చోట్ల శుక్రవారం మహిళా సంఘాల సభ్యులు ప్రజా ప్రతినిధులు జగన్ చిత్రపటానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలను నిర్వహించారు. కందూరు , పొదలకుంటపల్లి, 81 చిన్న ఉప్పరపల్లి, నంజంపేట, నెల్లిమంద, సోమల, ఇరికిపెంట, ఆవులపల్లి తదితర పంచాయతీలలో రైతు భరోసా కేంద్రాల వద్ద ముఖ్యమంత్రి ప్రసంగ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని సంఘాల వారు వీక్షించే విధంగా చర్యలు చేపట్టి ఆపై పాలాభిషేకాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు మండల సమాఖ్య అధికారులు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE II ADDL.
JUNIOR CIVIL JUDGE,CHITTOOR
O.S.No. 816 of 2022

Between:
R.Saraswathi ...-Plaintiff
And:
M.Sujatha ...Defendant

SUMMONS TO DEFENDANT

To:
1)M.SUJATHA, wife of M.Balajaraju,
D/o R.Subramanyam,
Govardhana Giri Village,
G.K.Vandla Vooru Village and Post,
Bangarupalem Mandal,Chittoor District

Madam, Please take notice that the above suit filed by the plaintiff against you for declaration of the registered gift settelement deed dt.13.11.2018 as not binding on her and for consequential relief of permanent injunction in respect of plaint shedule property which is posted to **29.08.2023** for your appearance before the above Hon'ble Court. Please attend before the above court on the above said date at **10-30 A.M** without fail and file your objections,if any, failing which the matter will be decided in your absence on exparty.
Hearing Date: 29-08-2023

Sd/-R.S.ANAND KRISHNA RAJU
Advocate,D.No. 22-268/6A,Lawyers Colony,
Kattamanchi,Chittoor,Mobile : 94402 50722

IN THE COURT OF THE II ADDL.
JUNIOR CIVIL JUDGE,CHITTOOR
I.A.No. 759 of 2022
O.S.No. 816 of 2022

Between:
R.Saraswathi ...Petitioner-Plaintiff
And:
M.Sujatha ...Respondent-Defendant

NOTICE TO THE RESPONDENT- DEFENDANT

To:
1)M.SUJATHA, wife of M.Balajaraju,
D/o R.Subramanyam,
Govardhana Giri Village,
G.K.Vandla Vooru Village and Post,
Bangarupalem Mandal,Chittoor District

Madam, Please take notice that the above petition is filed by the petitioner-plaintiff against you for grant of temporary injuction in respect of petition schedule property therein which is posted to **29.08.2023** for your appearance before the above Hon'ble Court. Please attend before the above court on the above said date at **10-30 A.M** without fail and file your objections,if any, failing which the matter will be decided in your absence on exparty.
Hearing Date: 29-08-2023

Sd/-R.S.ANAND KRISHNA RAJU
Advocate,D.No. 22-268/6A,Lawyers Colony,
Kattamanchi,Chittoor,Mobile : 94402 50722